గురువారం
THURSDAY
18.1.2024
సంపుటి (Volume): 13
సంచిక (Issue): 203
వెల (Price) రూ.6.50

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline
NAMASTE TELANGANA

కరీంనగర్ KARIMNAGAR
పేజీలు: 14 Pages: 14

గురువారం, సూర్యోదయం: 6-50, సూర్యాస్తమయం: 6-03. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం హేమంత రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: అష్టమి రాత్రి 8-45 వరకు. నక్షత్రం: అశ్విని రాత్రి 2-57 వరకు. వర్జ్యం: రాత్రి 11-04 నుంచి రాత్రి 12-38 వరకు. రాహుకాలం: పగలు 1-50 నుంచి పగలు 3-14 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-34 నుంచి ఉదయం 11-19 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-02 నుంచి పగలు 3-47 వరకు. అమృతకాలం: రాత్రి 7-56 నుంచి రాత్రి 9-30 వరకు.




## సింగిల్ చార్జ్‌తో 421 కి.మీ.

మార్కెట్లోకి టాటా పంచ్ ఈవీ

- స్మార్ట్ డిజిటల్‌లాంటి మోడ్రన్ ఫీచర్స్
- ప్రారంభ ధర రూ.10.99 లక్షలు
- టాప్ ఎండ్ 14.49 లక్షలు
- బుకింగ్స్ స్టార్ట్..22 నుంచి డెలివరీ

› 12

## ఇండియన్ టెక్టోనిక్ ప్లేట్‌లో చీలిక



- భారత భూగర్భంలో భారీ సంఘర్షణ
- పైకి పెరుగుతున్న హిమాలయాలు
- టిబెట్ రెండు ముక్కలయ్యే చాన్స్
- జియోఫిజికల్ యూనియన్ వార్షిక సమావేశంలో భూగర్భ శాస్త్ర నిపుణులు

› 7



## రోహిత్ రఫ్ఫాట

- హిట్‌మ్యాన్ అజేయ శతకం
- టీ20ల్లో ఐదో సెంచరీ
- అఫ్గాన్‌పై 'సూపర్' విక్టరీ
- 3-0తో సిరీస్ క్లీన్‌స్వీప్

› 14



## కోలుకుంటున్న కేసీఆర్

తుంటి ఎముక శస్త్రచికిత్స అనంతరం విశ్రాంతిలో ఉన్న బీఆర్‌ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు కోలుకుంటున్నారు. వైద్యుల సూచనల మేరకు ఆరు వారాలుగా సంబంధిత వ్యాయామం చేస్తూ సాధారణ స్థితికి చేరుకుంటున్నారు. వైద్యుల పర్యవేక్షణలో చేతి కర్రసాయంతో నడుస్తున్నారు. మరికొద్ది రోజుల్లో పూర్తిస్థాయిలో కోలుకుని సాధారణ స్థితికి వస్తారని వైద్యులు తెలిపారు. కేసీఆర్ నడుస్తున్న వీడియోను ఎంపీ సంతోష్‌కుమార్ ట్వీట్ చేశారు. త్వరలోనే కేసీఆర్ పూర్తిస్థాయిలో తనంతట తాను నడుస్తారని పేర్కొన్నారు.

- హైదరాబాద్, నమస్తే తెలంగాణ

# 80 వేల మంది అసహాయుల ఆక్రందన

**సీఎంఆర్‌ఎఫ్ కోసం ఎదురుచూపు**

- నవంబర్ నుంచి నిలిచిపోయిన చెక్కుల పంపిణీ
- దవాఖానల్లో బిల్లులకు సహాయం నిలిపివేత
- చెక్కులు రెడీగా ఉన్నా నెలన్నరగా పట్టని ప్రభుత్వం
- పేదలకు అందాల్సిన ఆర్థిక సహాయం 350 కోట్లు
- రాజకీయ కారణంతోనే పంపిణీకి వెనకడుగు?

హైదరాబాద్, జనవరి 17 (నమస్తే తెలంగాణ): పేద రోగులకు వరంగా నిలిచే ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) ఇప్పుడు అసహాయంగా మారింది. కాంగ్రెస్ సర్కారు అధికారం చేపట్టి నెలన్నర గడిచినా ఒక్కరికీ ఆర్థిక సహాయ చెక్కులు అందలేదు. దాదాపు 80 వేల మందికి సంబంధించిన రూ.350 కోట్ల విలువైన చెక్కులను సర్కారు పంపిణీ చేయలేదు. దీంతో ఎంతోమంది పేద రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. పేదవారికి రోగం వస్తే దగ్గరలో ఉన్న దవాఖానకు వెళ్లి చికిత్స చేయించుకుంటారు. చికిత్స ఖర్చు ఆర్థిక స్థోమతకు మించి అయితే వివరాలను పొందుపరుస్తూ ముఖ్యమంత్రికి అర్జీ పెట్టుకుంటారు. అయితే, ఎన్నికల షెడ్యూల్ నుంచి చెక్కుల జారీ నిలిచిపోయింది. ఎన్నికల కోడ్ వచ్చే ప్రమాదం ఉండటంతో అప్పటికే వచ్చిన దరఖాస్తులను పరిష్కరించి చెక్కులను కూడా సిద్ధం చేశారు. ఇలా సిద్ధమైన చెక్కులు సుమారు 35 వేలు ఉన్నాయి. వీటిని పంపిణీ చేసే సమయంలోనే ఎన్నికల షెడ్యూల్ రావటంతో అధికారులు వాటిని ఆపేశారు. ఎన్నికల కోడ్ డిసెంబర్ 5న ముగిసింది. అప్పటికే సిద్ధంగా ఉన్న చెక్కులను కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రోగుల కుటుంబాలకు పంపిణీ చేస్తుందని అంతా భావించారు. అయినా ఇప్పటికీ సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేపట్టలేదు. ప్రతి రోజు వందల మంది సెక్రటేరియట్ వద్దకు వచ్చి తమ సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల గురించి వాకబు చేస్తున్నారు.కేసీఆర్ సర్కారు పాలనలో సీఎంఆర్‌ఎఫ్ ద్వారా లబ్ధి పొందని కుటుంబం రాష్ట్రంలో దాదాపుగా లేదనే చెప్పవచ్చు. ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స తీసుకున్నా, ఆ పరిమితికి మించి ఖర్చయితే ఆ మొత్తాన్ని సీఎంఆర్‌ఎఫ్ ద్వారా అందించే ఏర్పాటు చేశారు. దీంతో › 2వ పేజీలో



బుధవారం తెలంగాణభవన్‌లో నిర్వహించిన నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

# నీళ్లు, కరెంట్ ఇవ్వండి



- జిల్లాల్లో 16-17 గంటలు కూడా కరెంటస్తలేదు
- ఇప్పటివరకూ పెట్టుబడిసాయమే పూర్తిగా ఇవ్వలేదు
- గోదావరి బేసిన్‌లో నీళ్లున్నా ఎందుకు వదలడంలేదు
- రైతులు నార్లు పోసుకొని ఆశగా ఎదురుచూస్తున్నరు
- కరెంటిస్తరా.. ఇయ్యరా? ఇస్తే ఎంతసేపు ఇస్తరు?
- ప్రభుత్వం స్పష్టత ఇయ్యాలె: నిరంజన్‌రెడ్డి డిమాండ్
- నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సన్నాహక సమావేశం

హైదరాబాద్, జనవరి 17 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో సాగు విస్తీర్ణం తగ్గడం అంటే కరెంటు సమస్య, పెట్టుబడి సమస్య, నీళ్ల సమస్య ఉన్నట్టేనని మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. కాబట్టి ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కృష్ణా బేసిన్‌లో నీటిని దృష్టిలో పెట్టుకుని రైతులు పంటలు వేసుకున్నారని, గోదావరి బేసిన్‌లో నీళ్లుండడంతో రెండోపంటకు సరిపోతాయని భావించి నార్లు పోసుకున్నారని తెలిపారు. సాగువిస్తీర్ణం తగ్గుతున్నదని పత్రికల్లో వార్తలు రావడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు పెట్టుబడి కింద ఇచ్చే రైతుబంధు సాయాన్ని ఎకరం లోపు ఇచ్చి ఆపేశారని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. నీళ్లు ఇస్తరో, ఇవ్వరో స్పష్టత లేదని విమర్శించారు. కరెంటు కోతలు ఉంటాయని ప్రభుత్వం అధికారికంగానే చెప్తున్నదని, చాలా జిల్లాల్లో కరెంటు 16-17 గంటలు కూడా రావడం లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చినట్టుగా 24 గంటల కరెంటు › 2వ పేజీలో

కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చింది. రాష్ట్రంలో ఆ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే ఏడాదికి మూడున్నర లక్షల కోట్ల రూపాయలు కావాలి. మన బడ్జెట్ రూ. 2.90 లక్షల కోట్లు మాత్రమే. ఎలాగూ అధికారంలోకి రామని అరచేతిలో వైకుంఠం చూపేలా మ్యానిఫెస్టో పెట్టారు. ఇప్పుడు హామీల సంగతి చూడమంటే అవసరంలేని విషయాలు తెరపైకి తెస్తున్నారు. కర్ణాటకలో ఐదు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కుడితిలో పడ్డ ఎలుకలా మారింది. గ్యారెంటీలు అమలు చేస్తే కర్ణాటక ఆర్థిక వ్యవస్థ కుప్ప కూలుతుంది. మన దగ్గర కూడా కాంగ్రెస్ నేతలు గ్యారెంటీల చావువార్త చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవు.

-హరీశ్‌రావు

## కుప్పకూలిన మార్కెట్




- ఒక్కరోజే సెన్సెక్స్ 1,628 పాయింట్లు డౌన్
- గడిచిన ఏడాదిన్నరలో ఇదే గరిష్ఠం
- 460 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- 4.6 లక్షల కోట్ల సంపద ఆవిరి

› 12

## 10వ ర్యాంకులో అమెరికన్ డాలర్

- కరెన్సీ కింగ్.. కువైట్ దినార్
- 15వ స్థానానికి పరిమితమైన రుపీ
- ఫోర్బ్స్-2024 జాబితా విడుదల

› 8






దావోస్‌లో అదానీ గ్రూప్ అధినేతతో పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంటున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

# దావోస్‌లో ఎంవోయూలు

Invest Telangana

- రాష్ట్ర ప్రభుత్వంతో పలు సంస్థల ఒప్పందాలు
- 37,600 కోట్ల పెట్టుబడికి 6 కంపెనీల సంసిద్ధత
- స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేస్తామన్న అదానీ గ్రూప్

హైదరాబాద్, జనవరి 17 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన సందర్భంగా బుధవారం పలు కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందాలు (ఎంవోయూ) కుదుర్చుకొన్నాయి. అదానీ గ్రూప్ సహా ఆరు కంపెనీలు మొత్తం రూ.37,600 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు › 3వ పేజీలో

## కాంగ్రెస్ మార్క్ రాజకీయం షురూ



మహేశ్ కుమార్ గౌడ్



బల్మూరి వెంకట్

- అద్దంకి దయాకర్‌కు అధిష్ఠానం షాక్
- ఎమ్మెల్సీ అభ్యర్థులుగా మహేశ్, వెంకట్
- చివరి నిమిషంలో అభ్యర్థులు తారుమారు
- అద్దంకి దయాకర్‌కు మోకాలడ్డిందెవరు?
- నేటితో ముగియనున్న నామినేషన్ల గడువు

హైదరాబాద్, జనవరి 17 (నమస్తే తెలంగాణ): ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ మార్క్ రాజకీయానికి తెరలేచింది. రాష్ట్ర రాజకీయాల్లో ఢిల్లీ లాబీయింగ్ ఎంత కీలకమో మరోసారి స్పష్టమైంది. ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లు రాత్రికి రాత్రి మారిపోవడం ఆ పార్టీ వర్గాల్లో కలకలం రేపింది. 'మీరు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎంపికయ్యారు' అంటూ మంగళవారం › 3వ పేజీలో

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ప్రతిపాదనలు వద్దు

తమిళిసై కీలక నిర్ణయం › 3




# శ్రీశైలం, సాగర్ సమర్పయామి!

**ప్రాజెక్టుల స్వాధీనానికి కేంద్రం నిర్ణయం.. నెలాఖరులోగా కేఆర్‌ఎంబీకి అప్పగించాలని ఆదేశం**

- సూత్రప్రాయంగా అంగీకరించిన రెండు రాష్ట్రాలు
- తెలంగాణ అభ్యంతరాలు బుట్టదాఖలు
- అభ్యంతరాలుంటే పరిశీలిస్తామన్న జలశక్తి శాఖ
- మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయం
- ప్రాజెక్టుల అప్పగింతతో మన హక్కులకు విఘాతమే

ఇదే ప్రతిపాదనను గతంలో తీవ్రంగా వ్యతిరేకించిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం



హైదరాబాద్, జనవరి 17 (నమస్తే తెలంగాణ): శ్రీశైలం, నాగార్జునసాగర్ ఉమ్మడి ప్రాజెక్టులకు సంబంధించిన 15 ఔట్‌లెట్లను ఈ నెలాఖరులోగా కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్‌ఎంబీ)కు అప్పగించేందుకు రెండు తెలుగు రాష్ట్రాలు సూత్రప్రాయంగా అంగీకరించినట్టు తెలుస్తున్నది. సంబంధిత ప్రతిపాదనలపై తెలంగాణ పలు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ వాటిని కేంద్ర జల్‌శక్తి శాఖ తోసిపుచ్చింది. తొలుత ఆ ప్రాజెక్టులను అప్పగించాల్సిందేనని, ఆ తర్వాత రెండు రాష్ట్రాలు ఎలాంటి అభిప్రాయాలను వ్యక్తం చేసినా పరిశీలిస్తామని తేల్చిచెప్పింది. ఈ విషయమై త్వరలోనే మరోసారి సమావేశం నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం శ్రీశైలం డ్యామ్ ఏపీ పరిధిలో, సాగర్ డ్యామ్ తెలంగాణ పరిధిలో › 3వ పేజీలో